## సభ్యసమాజం తలదించుకోవాలి

**మణిపూర్ ఘటన తీవ్ర మనోవేదనకు గురిచేసింది**
**ఉద్యమనేత ఎల్‌హెచ్‌పిఎస్ నాయకుడు మిట్టునాయక్**

**నందిగామ, జులై 23, ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు గిరిజన మహిళలను వివస్త్రను చేసి ఊరేగించిన ఘటన తనను తీవ్ర మనోవేదనకు గురిచేసిందని ఈ సంఘటన యావత్ భారతావని ముక్త కంఠంతో ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యమనేత ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్రనేత, ఇన్ముల్ నర్వ మాజీ సర్పంచ్ మిట్టునాయక్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మహిళల పట్ల దుర్మార్గంగా నీచాతినీచంగా వ్యవహరించిన తీరు యావత్ సభ్యసమాజాన్ని తలదించుకెనేలా చేసిందని, ఇలాంటి సంఘటన పునరావృత్తం కాకుండా భారత ప్రభుత్వం పకడ్బంధీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడే కందుకూరు మండల సర్వసభ్యసమావేశం

**కందుకూరు, జులై 23, ప్రభాతవార్త:** కందకూరు మండల సర్వసభ్య సమావేశం జులై 24 వతేదీ సోమవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని ఎంపిడిఓ వెంకట్‌రాములు తెలిపారు. ఎంపిపి మందజ్యోతి అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగే ఈ సమావేశానికి మండల పరిదిలోని సమస్త గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సమావేశాన్ని హాజరయ్యే అధికారులు తమ శాఖలకు సంబందించిన సవివరమైన సమాచారంతో సకాలంలో హాజరుకావాలని ఎంపిడిఓ సూచించారు.

## కాస్య పతకం సాధించిన క్రీడాకారునికి సన్మానం



మహేదర్‌ను సన్మానించిన గ్రామస్తులు

**కందుకూరు, జులై 23, ప్రభాతవార్త:** జాతీయ స్తాయిలో జరిగిన క్రాష్ బౌ షూటంగ్‌లో కాస్య పథకం సాదించిన మట్టిలో మాణిక్యం మాలగళ్ళ మహేందర్ నేటి యువతకు స్పూర్తిదాయకమని బాచుపల్లి సర్పంచ్ యాలాల శ్రీనివాస్ పేర్కొన్నారు. కందుకూరు మండలం బాచుపల్లి గ్రామానికి చెందిన మహేందర్ ఈ నెల 19, 20 తేదీలలో అగ్రాలో జరిగిన క్రాష్ బౌ షూటింగ్ లో జాతీయ స్తాయిలో కాస్య పథకం సాదించారు. ఈ సందర్బంగా గ్రామానికి చేరుకున్న మహేందర్‌ను సర్పంచ్ స్తానికులతో కలిసి ప్రత్యేకంగా సన్మానించిన అభినందించారు. ఈ సంర్బంగా శ్రీనివాస్ మాట్లా డుతు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్లుదలతో సాదనచేస్తు ముందుకు సాగితే విజయం తనంతట తానే వరిస్తుందన్నారు. జాతీయ స్తాయిలో క్రాష్ బౌ షూటింగ్‌లో కాస్య సథకం సాదించిన మహేందర్ ఎన్నో ఒడిదుడుకులను అదికమిస్తు పట్టుదలతో సాదనచేసి సాదించిన విజయం యువతకు స్పూర్తి దాయకమని ఇదే సూర్తితో ఇతను మరెన్నో విజయాలు సాదించాల న్నారు. ఈపతకం సాదించడమే కాకుండా ప్రపంచ స్తాయి పోటీలు అస్ట్రేలియా దేశంలో జరుగనున్నాయన్నారు. అక్కడ జరిగే ఈ పోటీలకు అర్హత సాదించ డం అభినందనీయమని అక్కడ మరిన్ని పతకాన్ని సాదించి కన్నవారి కలలను దేశ ప్రతిష్టను ఇనుమడింప చేయాలని అకాంక్షించారు. ఈ సంద ర్బంగా చిరుకానుకగా రూ 10 వేలరూపాయల నగదు పురస్కారాన్ని అందజే శారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కె ప్రెమలత బాల్‌రెడ్డి, శేఖర్‌గుప్త, యన్ రమేష్, కెమహేందర్‌గౌడ్, నర్సింహ్మా, వెంకటయ్య, జంగయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మను దర్శించుకున్న శ్రీనివాస్‌రెడ్డి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

**కడ్తాల్,జులై 23 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో మైసమ్మ దేవాలయాన్ని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సన్మానించి అమ్మవారి ఆశీస్సులు అందించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ



పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న జడ్పీటిసి దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా

**కడ్తాల్,జులై 23 ప్రభాతవార్త :** కడ్తాల్ పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు గోసుల కృష్ణయ్య (45) శనివారం రోడ్డు ప్రమాదం మరణించిన వార్త తెలుసుకున్న జడ్పీటిసి దశరథ్‌నాయక్, డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్ మృతదేహాన్ని పరామర్శించి నివాళులర్పించారు. శనివారం కృష్ణయ్య బంధువు అంత్యక్రియల్లో పాల్గొని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో కృష్ణయ్య మరణించారు. కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసాగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు గంప శ్రీను, వార్డు సభ్యులు మహేష్, మాజీ ఉపసర్పంచ్ భగవాన్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ వెంకటేష్, లియోక్లబ్ సభ్యులు జగదీష్, జగన్, మహేష్, నాయకులు పాండు, చెన్నయ్య పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**షాబాద్, జూలై 23, ప్రభాతవార్త :**

షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యా ర్థులు ఆదివారం నాగర్‌గూడలో ఓ పంక్షన్‌హాల్‌లో కలుసుకుని తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు. చిన్నతనంలో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికి మరిచిపోనిదని, విడదీయరానిదని గుర్తుచేసుకున్నారు.వ్యాపార, ఉద్యోగ,కుటుంబాల రీత్యా ఎక్కడెక్కడో స్థిరప డినవారు ఒక్క చోటికి రావడం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ఉపాధ్యాయులు నర్సింలు, యాదయ్య, హర బ్జన్‌సింగ్, రాజశేఖర్ ఉన్నారు.



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

# కులవృత్తులను ప్రోత్సహించడం అభినందనీయం

## మంత్రి సబితారెడ్డికి పాలభిషేకం సంఘం అధ్యక్షులు బాలయ్య



మంత్రి సబితారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కుమ్మరులు

**కందుకూరు, జులై 23, ప్రభాతవార్త:** కుమ్మరి కులస్తులకు ఇచ్చిన మాట ప్రకారం వారి సంఘానికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకున్న రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డికి కుమ్మర సంఘం తరపుణ ప్రత్యేక దన్యవాదాలు తెలుపారు. నియోజకవర్గం కుమ్మరి కులస్తులకు కందుకూరు మండలం కొత్తూరు గ్రామంలో రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కుమ్మరసంఘం అధ్యక్షులు ఎగిరిషెట్టి బాలయ్య ఆధ్వర్యంలో ఆదివారం కేటియించిన స్థలంలో భూమి పూజ నిర్వహించారు. అనంతరం మండల సంఘం ప్రతినిధులు కేంద్రం చౌరస్తాలో మంత్రి సబితారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న కులవృత్తులు ఎన్నో కుటుంబాలకు ఉపాధి కల్పి స్తుంద న్నారు. పరిస్థితుల ప్రభావం వలన కులవృత్తుల కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయని అ పరిస్థితులను అధికమించడానికి వారికి ఉపాధి అవకాశాలు పెంచడానికి పాలకులు అనేక కార్యక్రమాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. అందులో బాగంగా నూతన అవిష్కరణలు అందించడానికి మెలుకువలు నేర్పడానికి వారిని ప్రోత్సహిస్తు కళాకారులు నేర్చుకోవడానికి ట్రైనింగ్ కేంద్రం ఏర్పాటు చేసుకు నే అవకాశం స్థల కేటాయింపుద్వారా ఏర్పడిందన్నారు. కనుమరుగవుతున్న కులవృత్తులను పునర్జీవం పోసుకనేలా ప్రోత్సహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిఎం కేసిఅర్ గారికి మంత్రి సబితారెడ్డి కి ప్రత్యేక దన్యవాదాలను తెలిపారు. మారుతున్న పరిస్థితుల ప్రభావం కొత్త కొత్త కళలను నేర్చుకోవడానికి కేంద్రం గా నిలపడానికి కుమ్మరులకు మంత్రి సబితారెడ్డి సహ కారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించిం దన్నారు. ఈ అవకాశాన్ని కుమ్మరులు సద్వినియోగం చేసుకోవడానికి ముందుటారని ఈ అవకాశం కల్పించిన మంత్రి సబితారెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అండ గా ఉంటామని వారు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరసంఘం రాష్ట్ర నాయకులు జిల్లానాయకులు, నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎస్టిమేషన్ కాపీని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు అందజేసిన శ్రీ శంకరదాసమయ్య మేరు సేవా సమితి ప్రతినిధులు

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి, జూలై 23 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సానుకూలంగా స్పందించారని శ్రీ శంకరదాసమయ్య మేరు సేవా సమితి అధ్యక్షుడు శిలాంకోటి రవికుమార్ తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గాను ఎస్టిమేషన్‌ను మున్సిపల్ ఏఈతో వేయించి ఆ కాపీని ఆదివారం ఎమ్మెల్యేకి అందజేశామని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సానుకూలంగా స్పందించిన ఆయన ఎస్టిమేషన్ కాపీపై సంతకం చేసి దాని జిరాక్స్ కాపీని మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌కు అందజేయాలని సూచించారని రవికుమార్ తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి త్వరగా నిధులు విడుదల చేయాలని కూడా తాము కోరామని వివరించారు. తమ విజ్ఞప్తిని సానుకూలంగా విని పరిష్కరించేందుకు ఆసక్తి చూపించిన ఎమ్మెల్యే యాదయ్యకు మేరు సేవా సమితి తరఫున కృతజ్ఞతలు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఉపాధ్యక్షులు నాగులపల్లి రాజేశ్వర్, ప్రధానకార్యదర్శి శిలాంకోటి శివకుమార్, తదితరులు ఉన్నారు.

## వినూత్న ఆలోచనలతో యువత వ్యాపార రంగంలో రాణించాలి : ఎమ్మెల్యే



కార్ డెకర్స్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**శంకర్‌పల్లి, జూలై 23 ప్రభాతవార్త:** మారుతున్న ఆధనాతన సాంకేతిక పరిజ్ఞానంతో వినూత్న ఆలోచనలతో యువత వ్యాపార రంగంలో రాణించాలని అన్నారు. యువత వ్యాపార అవకాశాలను మెరుగుపర్చుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని అన్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. శంకర్‌పల్లి మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన రాజురెడ్డి కార్ డెకర్స్ షోరూంను ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునాతన హంగులతో కార్ డెకార్స్ షోరూం శంకర్‌పల్లిలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన రాజురెడ్డి కార్ డెకర్స్ షోరూం నిర్వాహకులను అభినందించారు. వినియోగదారులకు సరసమైన ధరలకు ఈ సేవలు అందుబాటులో ఉంచి, నాణ్యమైన సేవలు అందించినప్పుడే వినియోగదా రుల మన్ననలు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్రీనాథ్‌గౌడ్,నాయకులు గోపాల్‌రెడ్డి, బాలకృష్ణ, ఎజాస్, మోయిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి : వార్డుసభ్యుడు



మొక్కలు పంచుతున్న వార్డు సభ్యుడు చెన్నయ్య

**నందిగామ జూలై23,ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్రాణవాయువునిచ్చే మొక్కలు నాటి సంరక్షించాలని నందిగామ గ్రామ పంచాయతీ 14వ.వార్డు సభ్యుడు గంగిశెట్టి చెన్నయ్య పిలుపునిచ్చారు.ఆదివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా నందిగామ మండలం,పిట్టెలగూడెం గ్రామంలో ఇంటింటికి మొక్కలు పంచారు.మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ఐదు మొక్కలను అందజేశారు.



గ్రామ దేవతల గుడుల నిర్మాణానికి ఆరున్నర లక్షల రూపాయలు చెక్కు రూపంలో గ్రామస్తులకు విరాళంగా అందజేస్తున్న యాదిరెడ్డి

## గ్రామ దేవతల గుడుల నిర్మాణానికి విరాళం అందజేత

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 23, ప్రభాత వార్త:** పోచారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ దేవతల గుడుల నిర్మాణంతోపాటు దత్తాత్రేయ స్వామి విగ్రహానికి కలిపి మొత్తం ఆరున్నర లక్షల రూపాయలు ఎస్‌వైఆర్ ఫౌండేషన్ చైర్మన్ యాదిరెడ్డి గ్రామస్తులకు ఆదివారం అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సామల యాదిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గ్రామంలో నిర్మించే మహాంకాళి, పోచమ్మ, ఈదమ్మ, గడి మైసమ్మ గుడుల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించగా గ్రామంలోని శివాలయంలో దత్తాత్రేయ స్వామి విగ్రహానికి లక్షాన్నర రూపాయలు విరాళంగా గ్రామ పెద్దలకు అందజేసినట్లు తెలిపారు. నూతనంగా నిర్మించిన ఆలయాల్లో ఆగస్టు 24 నుండి 26 వ తేది వరకు విగ్రహ ప్రతిష్టాపన పూజలు 27 వ తేదిన బోనాల ఉత్సవాలు ఉంటాయని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వైఆర్ ఫౌండేషన్ చైర్మన్ సామల యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సామల లక్ష్మణ్ రెడ్డి, కార్యదర్శి సామల రాజిరెడ్డి, సభ్యులు సామల బుచ్చిరెడ్డి, సామల కొండల్ రెడ్డి, సామల రాజేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, స్థానిక నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ చెర్కు బద్రీనారాయణ గౌడ్, బి. యాదిరెడ్డి, నెల్లుట్ల సత్యనారాయణ, ఎం. లక్ష్మారెడ్డి, మెట్టు బాస్కర్ రెడ్డి, పి. నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఆసరా పింఛన్లు పెంచడం పట్ల హర్షం



శామీర్‌పేటలో వైఎస్ఆర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకులు సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయగా,పాల్గొన్న వికలాంగుల నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, జులై 23,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఆసరా పింఛన్ల వెయ్యి రూపాయలు పెంచట పట్ల శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం శామీర్‌పేటలోని వైఎస్ఆర్ చౌరస్తా వద్ద సిఎం కెసిఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగ శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి,బిఆర్ఎస్ నాయకులు ఎండి అప్జల్‌ఖాన్‌లు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందుతున్నారని, వికలాంగులకు నెల ఆసరా పింఛను 3016రూపాయల నుంచి 4016రూపాయలు పెంచటం అభినందనీ యమని అన్నారు. వికలాంగుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఆదుకుంటుందని వారు అన్నారు. వికలాంగుల సంక్షేమన కొరకు బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉప సర్పంచు ఎన్.రమేశ్, శామీర్‌పేట సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు మేడి రవి, వార్డుసభ్యులు డి.శ్రీకాంత్‌గౌడ్, నాయకులు బి. రవీందర్,శేఖర్, డేవిడ్, వికలాంగుల సమితి మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షులు బత్తిని బిక్షపతిగౌడ్, జిల్లా వికలాంగుల సమితి అధ్యక్షులు బూరుగు మల్లేశ, మండల వికలాంగుల అధ్యక్షులు ఎం.సాయిలు, సభ్యులు బి.రమేశ్, డి.రమేశ్‌గౌడ్, డి. భూమయ్య, మాదవరెడ్డి, పెంటయ్య, డి.శ్రీనివాస్, సుమన్‌ఖాన్, పర్శరాం, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కురుస్తున్న వర్షం

**జిల్లెడు చౌదరిగూడ, జులై 23,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో ఆదివారం వర్షం కురిసింది. గత వారం రోజులుగా ఎడతెరిపి లెకుంటు వర్షం కురవడం వల్లన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు పొలాల్లో ఎలాంటి పనులు చేసుకోవడానికి వీలు లేకుండ పోయిందని వాపోతున్నారు. వాహన దారులు రోడ్లపై ప్రయాణం చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ఇప్పటి వరకు ఎలాంటి పంట నష్టం, ఆస్థినష్టం జరగలేదని అధికారులు తెలిపారు.



పోచారం మున్సిపల్ నారపల్లిలోని గ్రామ దేవతల ఆలయాలను సందర్శించి పూజలు చేసిన మంత్రి మల్లారెడ్డి

## బొండ్రాయి పూజల్లో మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 23, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ నారాపల్లిలో ఆదివారం జరిగిన బొండ్రాయి ప్రతిష్టాపన పూజలతో పాటు బోనాల ఉరేగింపు కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. గ్రామంలో పలు ఆలయాలను మంత్రి సందర్శించి పూజలు చేశారు. మంత్రి వెంబడి మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, రవీందర్ గౌడ్, చింతల రాజశేఖర్, బి. హరిప్రసాద్‌రావు, స్థానిక నాయకులు మోటుపల్లి శ్రీనివాస్, అబ్బవతి నర్సింహ, మందాడి నరేందర్ రెడ్డి, పంగ అయోధ్య, శ్రీరాములు, పరుశురాం, మీసాల సురేశ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బొండ్రాయి పూజల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

నారపల్లిలో ఆదివారం జరిగిన బొండ్రాయి ప్రతిష్టాపన పూజలతో పాటు పలు గ్రామ దేవతల గుడులను సందర్శించి బీజేపీ నాయకులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యుడు ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఎంపీపీతో పాటు రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యురాలు, అంకుశాపూర్ ఎంపీటీసీ కొమ్మిడి శోభారాణి, ఆపార్టీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, కాడారి నర్సింహ, ప్రధాన కార్యదర్శి గుండె నరేశ్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, బి. జంగయ్య, రావుల శ్రీకాంత్, వంశీ తదితరులున్నారు.

## మాట మీద నిలబడతా : శ్రీకాంత్‌రెడ్డి



ఇందిరమ్మ కాలనీలో మంచినీటి పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న వార్డు సభ్యులు కందాడి శ్రీకాంత్‌రెడ్డి

**కీసర,జులై 23,ప్రభాతవార్త:** రాంపల్లిదాయర గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట మీద నిలబడతానని 1వ వార్డు సభ్యులు కందాడి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఇందిరమ్మ కాలనీలో వాటర్ పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న మంచినీళ్ల సమస్యను తన దృష్టికి కాలనీ ప్రజలు తేవడం జరిగిందన్నారు.అక్కడ కాలనీ ప్రజలు పడుతున్న భాదను తనను చలించివేసిందన్నారు.కాలనీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 24 గంటల్లోపే తన సొంద నిధులు 2 లక్షల 50 వేల రూపాయలతో వాటర్ పైప్‌లైన్ వేయించి కాలనీ ప్రజల సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు.వార్డు సభ్యులు మహేందర్,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి

**కీసర,జులై23,ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ 9వార్డు కౌన్సిలర్ కొమురెల్లి అనిత సుధాకర్‌రెడ్డి అన్నారు.ఆదివారం వార్డు పరిధిలోని విష్ణుపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ట్రినిటీ మల్టీ స్పెషాలిటీ హస్పిటల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా క్యాంపును కౌన్సిలర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అన్ని విధంగా ప్రజల వద్దకే వైద్యం అనే నినాదంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన ట్రినిటీ హస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసి అభినందించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి,షుగర్,కొలెస్ట్రాల్,జనరల్ ఫిజిషియన్,సిపిఆర్ తదితర పరీక్షలు నిర్వహించి సుమారు 50 మంది రోగులకు అనుభగ్నులైన డాక్టర్స్ సలహ తగిన సలహలు సూచనలు ఇవ్వ దం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కొత్తూరు జగదీష్, కార్యవర్గ సభ్యులు కృష్ణమాచార్యులు,పైళ్ల మల్లారెడ్డి, కాకళ్ల శ్రీనివాస్, సండ్లపురం అశోక్, వెంకటాచారీ, బొల్లినేని రాజేష్, శ్రీనివాసులు,ఉమేష్, త్రివిక్రమరావు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలి

**మహిళలపై జరిగిన ఘటనపై తీవ్రంగా ఖండించిన నాయకులు**



నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ఎమ్మార్పిఎస్ ,కుల సంఘాల నాయకులు

**నందిగామ జూలై23,ప్రభాతవార్త :** మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలపై జరిగి న ఘోర ఘటనపై ఆదివారం పలువురు కుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.మహిళల రక్షణే ధ్యేయమంటున్న బిజెపి ప్రభుత్వానికి మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న ఆరాచాకాలు కనిపించడం లేదా? ఈ ఘటన సభ్య సమాజం తలదించుకునేలా జరిగిందని ఎల్‌హెచ్‌పిఎస్ నాయకుడు జెట్టావత్ లక్ష్మణ్ నాయక్ ,ఎమ్మార్పిఎస్ షాద్‌నగర్ ఇంచార్జీ పెం టనోళ్ల రవి కుమార్ మాదిగ, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు ఇప్పలపల్లి దర్శణ్‌లు విచారం వెలిబుచ్చారు. మహిళలను నగ్నంగా ఉరేగించడం అత్యంత అమానుషం అన్నారు.దేవ సరి హద్దుల్లో విధులు నిర్వహిస్తూ భారతదేశ శత్రు దేశాలపై అనునిత్యం నిఘా పెడుతూ కాపలా కాస్తున్న భారతసైనికుల భార్యలకే భద్రత ఇవ్వలేని బిజెపి ప్రభుత్వం భారత బిడ్డలకు ఎలాంటి భరోసా కల్పిస్తుందని వారు ప్రశ్నించారు.జరిగిన ఘట నపై ప్రధానిమోడీ భారత మహిళలకు క్షమాపణ చెప్పాలని,మణిపూర్ రాష్ట్రంలో అల్లర్లకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఒకవైపు బేటీలు బచావో అంటున్న బిజెపి నాయకుల పాలనలో సామాన్య గిరిజన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘట నపై తక్షణమే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు కఠినమైన శిక్షలు విధించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.



